ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 15-08-2025 సమయం:18.10గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకతో అమలు చేస్తున్న పలు విధానాల ద్వారా పెట్టుబడు దారుల్లో భరోసా కల్పించడమే తమ లక్ష్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

2. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ధ్యేయం గా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

3. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపుతోందని , రవాణా శాఖలో పెంచిన పన్నులను వెంటనే తొలగించాలని BRS శాసనసభ్యుడు హరీశ్ రావు డిమాండ్ చేశారు.

4. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిని త్వరలోనే 100 మిలియన్ టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎండీ బలరామ్ తెలిపారు

5. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

<u>సీఎం-క్రెడాయ్</u>

రాష్ట్ర అభివృద్ధిలో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాలు కీలక చోదక శక్తులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లో జరిగిన క్రెడాయ్ ప్రాపర్టీ షోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ ప్రభుత్వం పారదర్శక విధానాలతో పెట్టుబడులను ఆహ్వానిస్తోందని తెలిపారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా , లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తమ ప్రభుత్వానిదని అన్నారు.

**(సౌండ్ బైట్ సీఎం)**

మెట్రో విస్తరణ జరగకపోవడం వల్ల హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయని ముఖ్యమంత్రి అన్నారు. షామీర్‌పేట , మేడ్చల్ వరకు మెట్రో విస్తరణకు కృషి చేస్తున్నామని తెలిపారు. మెట్రో, మూసీ, రీజినల్ రింగు రోడ్డు వంటి ప్రాజెక్టులకు కేంద్ర అనుమతులు కోరినట్టు తెలిపారు.

(డెస్క్)

CM

మూసీ నది పునరుద్ధరణ నుంచి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధి వరకు అనేక రంగాల్లో అభివృద్ధికి స్పష్టమైన విజన్ తో రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కృష్ణా , గోదావరి నది జలాల్లో రాష్ట్ర వాటా సాధించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గోల్కొండ కోటలో జరిగిన ప్రధాన ఉత్సవంలో ముఖ్యమంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు దళాల వందనం స్వీకరించారు. కాగా తెలంగాణ వ్యాప్తంగా ఈరోజు 79 వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హైకోర్టు , శాసనసభ, శాసనమండలి, సచివాలయం, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు , ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ జరిగింది.

(ఎంఎస్ఎల్)

**వరంగల్-పొంగులేటి**

తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి జిల్లా ప్రగతి నివేదికను , ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను, తెలంగాణ పురోభివృద్ధిని వివరించారు.

(బైట్ పొంగులేటి)

(పీటీసీ, వరంగల్)

**సీతక్క -ములుగు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. ములుగులోని తంగేడు మైదానంలో జాతీయ పతాకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే మేడారం జాతరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

బైట్ … సీతక్క

(పీటీసీ, ములుగు)

మంత్రి అడ్లూరి-జగిత్యాల

పేదల సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో 80 వేల 515 మంది రైతులకు 721.74 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని చెప్పారు.

(జగిత్యాల, పీటీసీ)

**శ్రీధర్ బాబు**

రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 616 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించిందని ఐటీ , శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు తెలిపారు. కరీంనగర్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ జెండాను ఎగురవేశారు.

(కరీంనగర్, పీటీసీ)

**కొండా సురేఖ-హన్మకొండ**

తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి కృషి చేస్తోందని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. హనుమకొండ జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు.

(పీటీసీ, హన్మకొండ)

**సింగరేణి-సీఎండి**

దేశ, రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని ఆ సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సంస్థ అధికారులు , కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు బొగ్గు ఉత్పత్తిని త్వరలోనే 100 మిలియన్ టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని 3 వేల మెగావాట్లకు, సౌర విద్యుత్ ఉత్పత్తిని 5 వేల మెగావాట్లకు పెంచేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు కొత్త వ్యాపారాల్లోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించారు.

(పీఎన్)

**సిద్దిపేట-హరీశ్ రావు కాంగ్రెస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపుతోందని బీఆర్ఎస్ నేత , మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో ఈ రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలపై అప్పులు , పన్నుల భారం తప్ప మరేమీ లేదని ఆరోపించారు. రవాణా శాఖలో రెండు నెలల్లో పన్నులు పెంచి ప్రజలపై 2 వేల కోట్ల భారం మోపారని, వాటిని ప్రభుత్వం వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

(పీటీసీ, సిద్దిపేట)

**తిరంగ ర్యాలీ**

హైదరాబాద్  యూసుఫ్‌గూడలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం వద్ద హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావుతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

(పీఎన్)

వాతావరణం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రేపు భూపాలపల్లి  , కరీంనగర్, కుమరంభీం ఆసిఫాబాద్ ,  మహబూబాబాద్,  మంచిర్యాల,  మెదక్,  నాగర్‌కర్నూల్,  నిర్మల్, నిజామాబాద్,  పెద్దపల్లి,  సిరిసిల్ల జిల్లాల్లో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

(డెస్క్)

**మెదక్ -మంత్రి వివేక్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో  'తెలంగాణ రైజింగ్  2047' విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని మెదక్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మెదక్‌లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

(పీటీసీ,మెదక్)

**ఖమ్మం-ఉపముఖ్యమంత్రి**

ఖమ్మం పోలీస్ మైదానంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.. జిల్లావ్యాప్తంగా మండల కేంద్రాలు , గ్రామాలు, పాఠశాలల్లోనూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

(ఖమ్మం)

**సంగారెడ్డి-రాజనర్సింహ్**

సంగారెడ్డి లోని పోలీస్ పరేడ్ మైదానంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జెండా ఆవిష్కరించి, జిల్లా ప్రగతిని వివరించారు.

(పీటీసీ, సంగారెడ్డి)

**జనగామ-విప్ ఐలయ్య**

జనగామలో జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జిల్లా ప్రగతి నివేదికను సమర్పించారు. మహబూబాబాద్ **లో** ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్ , నిజామాబాద్ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్. నిరంజన్ జాతీయ జెండా**ల**ను ఆవిష్కరించారు. పెద్దపల్లిలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ పాల్గొన్నారు.

(**మహబూ**బాబాద్, **పీటీసీ,** నిజామాబాద్, (పీటీసీ, పెద్దపల్లి, (పీటీసీ, జనగామ)

నల్లగొండ పట్టణం-కోమటిరెడ్డి

నల్లగొండను రాష్ట్రంలోనే ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పట్టణంలోని సెయింట్ అల్ఫోన్సస్ పాఠశాల వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాదాచారుల వంతెన పనులకు శంకుస్థాపన చేశారు.

(పీటీసీ, నల్లగొండ)